# రైతుల భూముల రిజిస్ట్రేషన్లకు విముక్తి....

## - రెండు గ్రామాల రైతులలో వెల్లివిరిసిన ఆనందం



నరసాపురం: ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :నరసాపురం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సందర్శించి నరసాపురం మండలం చిన్న మామిడిపల్లి, పెంటపాడు మండలం దర్శిపర్రు గ్రామాలలో రైతుల భూముల పెండింగ్ రిజిస్ట్రేషన్ల పరిష్కారానికి నేడు వెబ్ ల్యాండ్ లో రిజిస్ట్రేషన్ల ప్రక్రియను ప్రారంభించి, పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి కూడా ఉన్నారు. నరసాపురం మండలం చిన్న మామిడిపల్లి, పెంటపాడు మండలం దర్శిపర్రు గ్రామాలలోని కొంత ప్రాంతం నరసాపురం, తాడేపల్లిగూడెం మున్సిపాలిటీలలో కలవడంతో ఆయా గ్రామాలలో నిర్వహించిన రిసర్వే లో ఆ ప్రాంతాలకు ఎల్పీఎంలు విడుదల కాకపోవడం, గత రెండు సంవత్సరాలుగా రైతుల భూములకు రిజిస్ట్రేషన్లు జరగక పడుతున్న ఇబ్బందులు నేటితో తొలగిపోయాయి. ఈ రెండు గ్రామాల రిజిస్ట్రేషన్ సమస్యలను పరిష్కరించేందుకు జిల్లా యంత్రాంగం ప్రభుత్వంతో పలు దఫాలుగా చర్చించిన మీదట వెబ్ ల్యాండ్ లో 2.0 గ్రామాలుగా క్రియేట్ చేసి ఎల్పీఎంలు కాకుండా సర్వే నెంబర్లు జారీ ద్వారా నేటి నుండి రిజిస్ట్రేషన్ ల పక్రియకు మార్గం ఏర్పాటు చేయడం జరిగింది. గత రెండు సంవత్సరాలగా రైతులు తమ భూములను అవసరాలకు అమ్మడానికి, వారసులు పేరున రిజిస్ట్రేషన్ చేయడానికి ఆటంకంగా ఉండేది. రెండు గ్రామాల్లో సుమారు 1,700 ఎకరాలలోని 2 వేల మంది రైతులకు ప్రయోజనం చేకూరనున్నది. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, ఆర్డీవో దాసిరాజు, ఇంచార్జ్ సబ్ రిజిస్ట్రార్ ఎన్.నిరంజన్ కుమార్, తహసిల్దార్ ఐతం సత్యనారాయణ, పాల్గొన్నారు.

# అగ్ని బాధితులకు నిత్యాసర వస్తువులు పంపిణీ



అత్తిలి,ఫిబ్రవరి 11 (ప్రభాతవార్త) :అత్తిలి యానాదులు పుంతలో గల గాంధీ నగర్ లో మంగళవారం రాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో నష్టపోయిన చిట్టాబత్తుల వెంకటచంద్ర, వెంకట నరసింహారావు కుటుంబాలకు తెలుగుదేశం పార్టీ వారు నిత్యవసరవస్తువులు, కూరగాయలు అందజేశారు. ప్రభుత్వం తరపున తాసిల్దార్ దశిక వంశీ బియ్యం, పంచదార పంపిణీ చేశారు. ప్రభుత్వ పరంగా రావలసిన సహాయాన్ని కూడా అందజేస్తామని తాసిల్దార్ తెలిపారు. తణుకు శాసనసభ్యుడు ఆరు మిల్లి రాధాకృష్ణ ద్వారా ప్రభుత్వపరంగా బాధితు కుటుంబానికి మండల తెలుగుదేశం మాజీ అధ్యక్షుడు ఆనాల ఆదినారాయణరావు తెలిపారు. సహాయం పంపిణీ కార్యక్రమంలో నల్లూరు సురేష్, టిడిపి నాయకులు ఆల్తి నత్యనారాయణ, కొరిపల్లి ప్రసాద్, బోడపాటి సూర్యచంద్రరావు, కొరిపల్లి హరి తదితరులు పాల్గొన్నారు.

# వీఆర్ఏల మండల సంఘం



అత్తిలి, ఫిబ్రవరి 11( ప్రభాత వార్త ):అత్తిలి మండలం గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం నూతన కార్యవర్గం ఎనిక జరిగింది. మండల శాఖ అధ్యక్షునిగా బి కాంతి కుమార్,ఉపాధ్యక్షునిగా ఆర్ ఏసు రత్నం, కార్యదర్శి గా వై దుర్గాదేవి కోశాధికారి ఎన్ చిట్టి కోటిలింగం ఎన్నికయ్యారు. మండలాల వీఆర్ఏలు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

# నేటి నుండి బందంచర్లలో రీ- సర్వే



టి.నరసాపురం ఫిబ్రవరి 11 ప్రభాతవార్త మండలంలోని బందంచర్ల గ్రామంలో గురువారం నుండి జరిగే రీ- సర్వే కు రైతులు సహకరించాలని తహశీల్దార్ టి ఎస్ సాయి బాబా తెలిపారు. బందంచర్ల సచివాలయం వద్ద బుధవారం గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బందంచర్ల గ్రామంలో 500 మంది రైతులకు చెందిన 2100 ఎకరాల భూమి రీ- సర్వే చేయవలసి వుందని, రీ- సర్వే సమయంలో దగ్గర వుండి రీ- సర్వే కు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పలువురు రైతులు పాల్గొన్నారు.

# అగ్ని బాధితులకు రెడ్ క్రాస్ సహాయం



అత్తిలి, ఫిబ్రవరి 11( ప్రభాత వార్త ) అత్తిలి యానాదుల పుంతలో గల గాంధీ నగర్ లో మంగళవారం రాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో నష్టపోయిన బాధిత కుటుంబాలకు రెడ్ క్రాస్ సంస్థ తరపున 20 వేలు రూపాయలు విలువ చేసే కిట్టులను పంపిణీ చేసినట్లు అత్తిలి మండల టిడిపి అధ్యక్షుడు పోలిశెట్టి చందు తెలిపారు. బాధితులకు అవసరమైన సహాయాన్ని తణుకు శాసనసభ్యుడు ఆరిమిల్లి రాధాకృష్ణ ద్వారా అందించే ఏర్పాటు చేయగలమని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పెండ్యాల సూర్య, అల్లం మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి వార్డులో ఉన్న అన్ని సమస్యలు పరిష్కరిస్తాము- పోత్తూరి రామరాజు



నరసాపురం ప్రభాతవార్త : నరసాపురం పట్టణం ఆరో వార్డు గంట్లమ్మ దేవాలయం నందు తెలుగుదేశం పార్టీ వార్డు కార్యకర్తల ఆత్మీయ సమావేశం అధ్యక్షులు రెడ్డి సూర్యనారాయణ ఆధ్వర్యంలో జరిగింది. బుధవారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ నర్సాపురం నియోజకవర్గ ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు పాల్గొని మాట్లాడారు. కార్యకర్తల ఐక్యత అత్యంత అవసరమని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయడం ప్రతి కార్యకర్త బాధ్యత అని అన్నారు. రానున్న రోజుల్లో గ్రామ స్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు పార్టీ కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపట్టాలని పిలుపునిచ్చారు. వార్డులోని ప్రజలు డ్రైనేజీ,కరెంటు ఇళ్ల పట్టాలు, ఇంటి లోన్లు, శానిటేషన్, పెన్షన్లు తదితర అంశాలను ప్రస్తావించారు. ఈ సమస్యలన్నిటిని అధికారులతో మాట్లాడి తక్షణ పరిష్కార ఏవిధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడమే తెలుగుదేశం పార్టీ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలబడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజు జక్కం శ్రీమన్నారాయణ నరసాపురం పట్టణ పార్టీ అధ్యక్షులు, ఏఎంసీ చైర్మన్ సొసైటీ అధ్యక్షులు అధికార అనంతరామారావు, తెలుగుదేశం పార్టీ ప్రధాన పట్టణకార్యదర్శి కొప్పడ సరేష్ నాగిడి రాంబాబు నరసాపురం నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు. పట్నాల జగన్ పట్టణ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు కోరాడ పాపారావు యూనిట్ ఇంచార్జ్, పెంద్ర శ్రీనివాసు జిల్లా బీసీ నాయకులు, దివి వెంకటేశ్వరావు, బుంగ రమేష్ కుమార్ తుమ్మలపల్లి లక్ష్మీనారాయణ, సిందాడి నిరీక్షణ రావు, గంధం సత్యబాబు, సాకేటి రమణ, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పండిత్ దీనదయాల్ ఉపాధ్యాయుకు ఘనంగా నివాళులు



వేలేరుపాడు, ఫిబ్రవరి 11,ప్రభాత వార్త :ఏలూరు బీజేపీ పార్టీ జిల్లా అధ్యక్షులు చౌటపల్లి. విక్రమ్ కిషోర్ ఆదేశానుశారం ఏకాత్మ మానవతావాద దృష్ట, అంత్యోదయ సిద్ధాంతకర్త,భారతీయ జన సంగ్ వ్యవస్థాపకులు పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయకు సమర్పణ దినోత్సవం వేలేరుపాడు మండలంలో మేడేపల్లి గ్రామములో బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు ఒలేటి బాలకృష్ణ ఇంటివద్ద పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా సమర్పణ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఫ్లెక్సీలు తొలగించాలని కోరుతూ వినతి

అత్తిలి, ఫిబ్రవరి 11( ప్రభాతవార్త) అత్తిలి మండలం ఆరవల్లి గ్రామంలో తన మనోభావాలను దెబ్బతీసే విధంగా ఆరవల్లి గ్రామానికి చెందిన ఇరువురు వ్యక్తులు ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలు తొలగించాల్సిందిగా ప్రజా విజ్ఞప్తుల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేసినట్లు గ్రామానికి చెందిన ముమ్మిడివరపు ప్రతాప్ కుమార్ తెలిపారు. తన పట్ల వ్యంగంగా ఫ్లెక్సీని ఏర్పాటు చేశారని తెలిపారు. గత నెలలో ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. దీనిపై అత్తిలి హెడ్ కానిస్టేబుల్ బి శ్రీనివాస్ ను వివరణ కోరగా ఫ్లెక్సీ ని తొలగించాల్సిందిగా ఆరవల్లి పంచాయతీ వారిని లిఖిత పూర్వకంగా కోరినట్లు తెలిపారు.

# మ్యుటేషన్ ప్రక్రియను పక్కాగా నిర్వహించాలి.. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



నరసాపురం ప్రభాతవార్త :నరసాపురం ఆర్డీవో కార్యాలయంను బుధవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆకస్మికంగా సందర్శించి కొన్ని భూమి, స్థిరాస్తిలకు సంబంధించి యజమాన్యంలో మార్పులను ప్రభుత్వ రెవెన్యూ రికార్డుల్లో నమోదు చేసే ప్రక్రియను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ మ్యుటేషన్ ప్రక్రియను వివాదాలకు తావు లేకుండా పక్కగా నిర్వహించాలన్నారు. మ్యుటేషన్ అనేది భూమి యజమాన్యంలో మార్పు వచ్చినప్పుడు ప్రభుత్వ రికార్డుల్లో నమోదు చేసే ముఖ్యమైన ప్రక్రియ అన్నారు. ఇది చట్టబద్ధ హక్కుకు ప్రత్యామ్నాయం కాకపోయినా, పరిపాలనా పరంగా చాలా అవసరం అన్నారు. భూమి కొనుగోలు చేయడం, వారసత్వం రావడం జరిగిన వెంటనే మ్యుటేషన్ పూర్తి చేసుకోవాలన్నారు. ఒక భూమి లేదా ఆస్తి యజమాని మారినప్పుడు, ఆ మార్పును గ్రామ, మండల రెవెన్యూ రికార్డుల్లో మ్యుటేషన్ చేయించాల్సి ఉంటుందన్నారు. ప్రభుత్వ రికార్డుల్లో కొత్త యజమాని పేరు నమోదు కావడం వల్ల పన్నులు చెల్లించడం, పాసుబుక్లు పొందడం వంటివాటికి సులువుగా ఉంటుందన్నారు. మ్యుటేషన్ ప్రక్రియకి సంబంధిత మండల రెవెన్యూ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని లేదా ఆన్లైన్ పోర్టల్ ద్వారా రిజిస్ట్రేషన్ డీడ్ కాపీ, పాత పట్టాదారు పాసుబుక్ ఆధార్, గుర్తింపు పత్రాలు, వారసత్వ ధృవపత్రం సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, ఆర్డీవో దాసిరాజు ఉన్నారు.

## నరసాపురంలో డంపింగ్ యార్డ్, గురుకులం ఏర్పాటుకు స్థలాల పరిశీలన

### -జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి



నరసాపురం ప్రభాతవార్త: నరసాపురం పట్టణంలో డంపింగ్ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి విస్తృతంగా పర్యటించి పలు అనువైన ప్రాంతాలను పరిశీలించారు. పట్టణంలో చెత్త నిర్వహణ సరైనవిధంగా లేకపోవడం వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రత్యక్షంగా పరిశీలించి సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ డంపింగ్ సమస్య ఒక్క అధికారులదే కాకుండా ప్రతి పౌరుడి సమస్య అని పేర్కొన్నారు. పరిశుభ్రత లేకపోతే ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని ప్రజలు గ్రహించాలని సూచించారు. టన్నులు కొద్ది చెత్తను ప్రతిరోజు ఉత్పత్తి చేయడమేకాదని, దాన్ని సక్రమంగా నిర్వహించేందుకు అవసరమైన స్థలాన్ని కేటాయించడంలో కూడా ప్రజలు సహకరించాలని తెలిపారు. డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు అనువైన ప్రదేశాన్ని గుర్తించడంలో స్థానిక ప్రజలు సానుకూల దృక్పథంతో ముందుకు రావాలని కోరారు. అలాగే నరసాపురంలో గురుకుల విద్యాసంస్థ ఏర్పాటుకు కూడా స్థలాలను పరిశీలించినట్లు తెలిపారు. విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించే విధంగా అనువైన స్థలాన్ని ఎంపిక చేసి, త్వరలోనే ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపనున్నట్లు వెల్లడించారు. జిల్లా యంత్రాంగం ప్రజల సహకారంతో డంపింగ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడమే లక్ష్యంగా పనిచేస్తుందని జాయింట్ కలెక్టర్ స్పష్టం చేశారు. పట్టణ అభివృద్ధి, పరిశుభ్రత మరియు విద్యా సదుపాయాల విస్తరణ కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఈ సందర్భంలో ఆర్డిఓ దాసిరాజు, తహసిల్దార్ ఐవివి సత్యనారాయణ, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

# పేరుపాలెం బీచ్ లో

# తాబేలు డాల్ఫిన్ మృతదేహాలు





మొగల్తూరు ఫిబ్రవరి 11 (ప్రభాతవార్త) మొగల్తూరు మండలం పేరుపాలెం బీచ్ లో సముద్రం అలల ఒత్తిడికి గత రెండు రోజులుగా సుమారు 40 తాంబేళ్లు ఒక డాల్ఫిన్ మృత్యువాత పడిన ఘటనలో బుధవారం స్థానికులు ఆందోళన చెందుతున్నారు, ఈ సమాచారం అందుకున్న మత్స్యశాఖ మరియు అటవీ శాఖ అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని మృతిచెందిన తాంబేళ్లు డాల్ఫిన్ కళేబారాలను పరిశీలించారు, సముద్రం ఒడ్డుకు కొట్టుకు వచ్చిన కళేబారాలను అధికారులు పోస్టుమార్టం నిర్వహించారు, మృతికి గల కారణాలను తెలుసుకునేందుకు చర్యలు చేపట్టారు సముద్రం అలల ప్రభావం వల్ల లేదా వలలో చిక్కుకోవడం కాలుష్యం వంటి కారణాలవల్ల మృతి చెందడం జరుగుతుందని అధికారులు ప్రాథమికంగా భావిస్తున్నారు

# మట్టి నమూనా పత్రాలను అందజేత



చాట్రాయి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త : మండలంలో ఇటీవల సేకరించిన మట్టి నమూనాలను పరీక్షలు నిర్వహించి రైతులకు అందజేసినట్లు మండల వ్యవసాయాధికారి బి శివశంకర్ చెప్పారు. ఖరీఫ్ 2025 సీజన్ లో సేకరించిన 1250 మట్టి నమూనాలను విశ్లేషించి భూసార పరిరక్షణ పథకం కింద భూసార పరీక్ష పత్రములను రైతులకు రైతు సేవ కేంద్రాల వద్ద అందచేశామని చెప్పారు. రైతులకు మట్టి నమూనాలను పరీక్షించడం వల్ల రైతుల భూసారాన్ని అర్థం చేసుకొని అవసరమైన ఎరువులను మాత్రమే వాడి పెట్టుబడి ఖర్చును తగ్గించుకోవచ్చునన్నారు. పంట దిగుబడిని పెంచుకోవచ్చునని నేలతత్వం ఆమ్లం మరియు క్షారము స్వభావం తెలుసుకోవడం ద్వారా భూమిని నిసారం కాకుండా కాపాడుకోవచ్చన్నారు. సూక్ష్మ పోషకాలు లోపం ఉన్న యెడల గుర్తించి వాటిని నివారించవచ్చు. కావున రైతులు భూసార పరీక్షలు ద్వారా నేలల్లో ఉండే పోషకాలను తెలుసుకొని వ్యవసాయ పద్ధతులను అవలంబించాలని తెలియ చెప్పారు. చాట్రాయి గ్రామంలోని రైతులకు కొవ్వూరి లింగయ్య మరియు కోట జోజి రైతులకు మరియు ఇతర రైతులకు భూసార పరీక్ష పత్రములను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# దేశానికే దిక్సూచి దీన్ దయాళ్ జీ



చాట్రాయి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :ఏకాత్మక మానవవాదం అనే పుస్తకాన్ని రచించి భారతదేశానికే దిక్సూచిగా పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ నిలిచారని భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు ఓబిళ్ళనేని రాజా అన్నారు. చాట్రాయి మండలం చీపురుగూడెం గ్రామంలో పండిట్ దీన దయాలజీ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి మాట్లాడుతూ భారతదేశ ప్రగతి పథంలో నడవాలంటే ఏకాత్మక మానవవాదమే సరైన మార్గమని చాటి చెప్పిన మహనీయుడని కొనియాడారు. చనుబండలో ఎస్సీ మోర్చా ఏలూరు జిల్లా అధ్యక్షులు శ్రీకర్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ దేశం కోసం ప్రతిక్షణం పాటుపడిన మహనీయుడు అన్నారు. ఈ సిద్ధాంతం ప్రకారం సమాజం, అభివృద్ధి ,వ్యక్తి యొక్క కుటుంబం , దేశం,సమాజం, ఇవన్నీ సమన్వయంతో అభివృద్ధి చెందాలి భారతీయ సంప్రదాయ విలువల ఆధారంగా అభివృద్ధి జరగాలని ఆయన భావించారన్నారు. కిసాన్ మోచ జిల్లా ఉపాధ్యక్షులు నెక్కలపు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించగా ఆయన మాట్లాడుతూ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ఆలోచనలు నేటికీ భారత రాజకీయాలలో ప్రాధాన్యం కలిగి ఉన్నాయన్నారు. చాట్రాయిలో జిల్లా బీసీ మోర్చ కోశాధికారి ఆదిమూలం నాగమోహన్ శర్మ ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు.

## సాగు భూమి ఉన్న ప్రతి ఒక్క రైతు విశిష్ట సంఖ్య నమోదు చేసుకోవాలి

### వ్యవసాయశాఖ జేడి హబీబ్ భాషా



జీలుగుమిల్లి, ఫిబ్రవరి-11, ప్రభాతవార్త: సాగు భూమి ఉన్న ప్రతి ఒక్క రైతు విశిష్ట సంఖ్య నమోదు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి హబీబ్ భాషా తెలిపారు. మండలంలోని దర్భగూడెంలో రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ ఫార్మర్ రిజిస్ట్రేషన్, ఐడీ ఆవశ్యకత, ఏ పి ఏ ఐ ఎం ఎస్ యాప్ లో రైతు రిజిస్ట్రేషన్లు, ఈ- పంట నమోదు గురించి రైతులకు అవగాహన కల్పించారు. కేంద్ర, రాష్ట ప్రభుత్వ పథకాలు పీఎం కిసాన్, పంటల భీమా, అన్నదాత సుఖీభవ తదితర పథకాలకు అర్హత కలిగి ఉన్న రైతులు తప్పని సరిగా ఈ పదకొండు అంకెలు (11) గల (ప్రత్యేక విశిష్ట సంఖ్య) రైతు ఐడీ ను నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ పురం సహాయ వ్యవసాయ సంచాలకుల బుజ్జిబాబు, మండల వ్యవసాయ అధికారి కే గంగాధరం, గ్రామ ఉద్యానవన సహాయకురాలు మడకం దీపిక, తమ్మన సాంబ, దాసరి జానికిరాంరెడ్డి, మొడియం ముత్యాలరావు, మడకం దుర్గారావు, కోర్స దుర్గారావు, అలవాల గంగిరెడ్డి తదితర రైతులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పి అంకంపాలెంలో ఒడిస్సా యువతి మృతి



జీలుగుమిల్లి, ఫిబ్రవరి-11, ప్రభాతవార్త :మండలం పి. అంకంపాలెం గ్రామంలో ఓ యువతి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. వివరాలు ప్రకారం ఒడిస్సా రాష్ట్రం రాయగడ జిల్లా బెల్వడి గ్రామానికి చెందిన రష్మిక (19) గత కొద్దిరోజుల క్రితం ఓ కుటుంబంలో కలిసి కోళ్ల ఫారంలో పనిచేసేందుకు వలస వచ్చినట్లు తోటి కూలీలు తెలిపారు. ఈమె మృతికి వివాహేతర సంబంధమే కారణమనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. సంఘటన స్థలాన్ని జీలుగుమిల్లి పోలీసులు పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# తెదేపా నాయకుల పరామర్శ



కామవరపుకోట,ఫిబ్రవరి 11,(ప్రభాత వార్త): గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతు విశ్రాంతి తీసుకుంటున్న విలేఖరి కడిపి పాపారావు, మరియు ఆయన మాతృమూర్తి వరలక్ష్మిలను బుధవారం కామవరపుకోట మండల తెలుగుదేశం నాయకులు స్థానిక మెరిల బజారులోని ఆయన స్వగృహానికి వెళ్లి ఇరువురిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వపరంగా అండగా ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు కోనేరు వెంకట సుబ్బారావు,ఘంటా సుదీర్ బాబు, నెక్కలపు సూర్యనారాయణ, చాన్ భాషా, గోరిక సతీష్, బిరుదుగడ్డ రాజేష్, గోధుమ మధు తదితరులు పాల్గొన్నారు.

## తణుకు చేరుకున్న ఫెడల్ ఫర్ ఫ్రీడం సైకిల్ యాత్ర



తణుకు, ఫిబ్రవరి 11(ప్రభాత వార్త): సామాజిక స్పృహ, యువజన చైతన్యాన్ని పెంపొందించే ఉద్దేశ్యంతో ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యాశాఖ, రెడ్ రోప్ మూమెంట్ సంయుక్తంగా చేపట్టిన ఫెడల్ ఫర్ ఫ్రీడమ్ సైకిల్ యాత్ర మంగళవారం తణుకు చేరుకుంది. మైల్స్ ఫర్ మైండ్స్, జస్టిస్ ఫర్ ఆల్ అనే సందేశంతో రాజమండ్రి నుంచి ప్రారంభమైన ఈ యాత్రకు తణుకులో చిట్టూరి ఇంద్రయ్య ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ యాత్రలో రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలకు చెందిన విద్యార్థులు ఆకర్షణగా నిలిచారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ సి. హెచ్.ఏడుకొండలు అధ్యక్షతన జరిగిన అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతూ, ఈ యాత్ర విద్యార్థుల్లో సామాజిక బాధ్యత, పౌర చైతన్యం పెంపొందించడానికి ఎంతో సహాయకరమన్నారు. యువతలో పెరుగుతున్న మాదకద్రవ్యాలు, మానసిక ఒత్తిడి, సైబర్ మోసాలు వంటి సమస్యలపై అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని చెప్పారు. ఈ కార్యక్రమంలో రెడ్ రోప్ మూమెంట్ వ్యవస్థాపకురాలు క్రిసోలైట్ సనమండ మాట్లాడుతూ ఈ యాత్ర యువతలో సామాజిక స్పృహ, న్యాయం, భద్రతపై అవగాహన పెంచడమే లక్ష్యమని అన్నారు. విద్యతో పాటు వ్యక్తిత్వ వికాసం, భావోద్వేగ సమతౌల్యం, మానసిక ఆరోగ్యం యువతకు అత్యంత ముఖ్యం అని గుర్తుచేశారు. మానసిక ఒత్తిడిని తగ్గించడానికి భావోద్వేగ, శారీరక, సృజనాత్మక హాబీలు సహాయపడతాయని చెప్పారు. సామాజిక మాధ్యమాల్లో మహిళలను వస్తువులా చూపించే ధోరణి ఆందోళనకరమని, వివక్షను ధైర్యంగా ఎదుర్కొనే అవగాహన విద్యార్థుల్లో ఉండాలని సూచించారు. ప్రతి ఒక్కరికి వ్యక్తిగత సరిహద్దులు అవసరమని, ఏ పరిస్థితినైనా ఆత్మవిశ్వాసంతో ఎదుర్కోగల ధైర్యం పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ యాత్ర ద్వారా వీధి నాటకాలు, ప్రత్యక్ష చర్చలతో సామాజిక న్యాయం, హెచ్ఐవీ, ఎయిడ్స్, లైంగిక విద్య, మహిళా భద్రత వంటి ముఖ్య అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్నట్లు తెలిపారు. యాత్రలో పాల్గొన్న విద్యార్థులు మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై ఒక డ్రామా ప్రదర్శన చేసి ప్రేక్షకులను ఆలోచింపజేశారు.

## ప్రతి సమాచారం స్టేట్ టూ బూత్ - లీడర్ టు కేడర్ : మండల టిడిపి అధ్యక్షులు కిలారు



కామవరపుకోట,ఫిబ్రవరి 11,(ప్రభాత వార్త): మండలంలో మై టిడిపి యాప్ కు సంబంధించి పోస్టర్స్ ను ప్రతి గ్రామ పార్టీ అధ్యక్షులు ఆయా పంచాయతీలలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలి అని ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్ సూచించారని తెలిపారు. బుధవారం కామవరపుకోటలోని ఆయన నివాసంలో మండలం పార్టీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ప్రతి సమాచారం స్టేట్ నుంచి బూత్ ల వరకు లీడర్ నుంచి కేడర్ వరకు క్షణాల్లో అందించే మై టిడిపి యాప్ తీసుకురావడం జరిగిందని అన్నారు. మండలంలోని ప్రతి పంచాయతీలో గ్రామపంచాయతీ అధ్యక్షులు చొరవ తీసుకుని రెండు రోజుల వ్యవధిలో ఏర్పాటు చేసి పార్టీ ఆదేశాలను పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి ఉపాధ్యక్షులు జుజ్జురి బాబ్జి, మండల ప్రధాన కార్యదర్శి గోరీక.సతీష్, బొప్పన.వీర శేఖరరావు, దాని.ఏసురత్నం, పామర్తి.శేఖర్ తదితరులు పాల్గొన్నారు